క్లుప్తంగా

అంగన్‌వాడీలకు షోకాజ్ నోటీసులు

బల్లికురవ: సమ్మెలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు బుధవారం షోకాజ్ నోటీసులు అందజేసినట్లు సంతమాగులూరు ఐసీడీఎస్ సీడీపీవో దాసరి సుధ తెలిపారు. బల్లికురవ, సంతమాగులూరు మండలాల్లో 134 మంది కార్యకర్తలు, 130 మంది సహాయకులు నెలరోజులుగా సమ్మెలో ఉన్నారన్నారు. తదనుగుణంగా జీవో జారీ చేసిందని తెలిపారు. పెండింగ్ నిధులు విడుదల చేసినా అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు విధుల్లో చేరకపోవటంలన గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, ఇబ్బందులు పడుతున్నారన్నారు. పదిరోజుల లోపు సంజాయిషీ ఇవ్వాలని సీడీపీవో హెచ్చరించారు.

విశ్వబ్రాహ్మణ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘ సభ్యులు

చీరాల అర్బన్: నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాలులో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి అధ్యక్షుడు వంగిపురపు శివనాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. సంఘం అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు గొర్రెపాటి ప్రభాకర విశ్వకర్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కడలి జగదీష్, జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు వంగిపురపు చిత్తరంజన్ శర్మ, పణిదెపు శివాంజనేయప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఓలేటి రవిచంద్ర, చోడ గిరిధర్, కోశాధికారి పిచ్చయాచారి, ఎ.నాగవీరభద్రాచారి, వెల్లంకి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

చీరాల అర్బన్: డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు డీఎం జె.శ్యామల బుధవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చీరాల డిపో పరిధిలోని పర్చూరు, చీరాల నియోజకవర్గాలలోని ప్రయాణికులు సలహాలు, సూచనలు అందించాలన్నారు.

13 నుంచి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

జే.పంగులూరు: సంక్రాంతి సందర్భంగా మండల పరిధిలోని పంగులూరు గ్రామంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు 13వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. మొదటి బహుమతి రూ. 15,116 అద్దంకి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి అందిస్తున్నారు. రెండో బహుమతి రూ. 10116 రాయిణి రాంబాబు జ్ఞాపకార్థం తమ్ముడు రాయిణి సుబుద్ధి, మూడో బహుమతి రూ.5,116 కొణతం బ్రదర్స్, నాలుగో బహుమతి రూ. 3116 గణేష్ యూత్ ఫోర్స్ అందిస్తున్నారు. వివరాలకు 74166 77241 నంబర్‌కు సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు కొలలపూడిలో కబడ్డీ పోటీలు..

మార్టూరు: సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని కొలలపూడి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుతులుగా రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేల నగదు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలో పాల్గొనే వారు నేటి ఉదయం పది గంటల లోపు రూ.500 ఎంట్రీ ఫీజు చెల్లించాలన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

మేదరమెట్ల: జాతీయ రహదారిపై జరిగిని రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ ఒక వ్యక్తి మరణించాడు. ఎస్సై పీ.నాగశివారెడ్డి వివరాల మేరకు.. ఈనెల 7వ తేదీ రాత్రి ఒంగోలుకు చెందిన గ్రీకు ఒంగోలు నుంచి అద్దంకికి మోటరు బైకుపై వెళుతూ మేదరమెట్ల జాతీయ రహదారి తమ్మవరం రోడ్డు సమీపంలో ముందు వెళుతున్న లారీని వెనుక నుంచి ఢీకొన్నాడు. సంఘటనలో తీవ్ర గాయాలైన గ్రీకు ఒంగోలులో చికిత్స పొందతూ బుధవారం మృతి చెందాడు. ఈ మేరకు మేదరమెట్ల ఎస్సై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

13 నుంచి స్వర్ణలో క్రీడా సంబరాలు

కారంచేడు: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు క్రీడా సంబరాలను నిర్వహిస్తున్నట్లు స్వర్ణ సేవా సమితి నిర్వాహకులు తెలిపారు. స్వర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన ఉదయం లైబ్రరీ వద్ద చెస్ పోటీలు, 14వ తేదీన ఉదయం ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్, మధ్యాహ్నం హైస్కూల్‌లో వాలీబాల్, శివాలయం వద్ద సాయంత్రం ముగ్గుల పోటీలు జరుగుతాయన్నారు. 15వ తేదీన ఉదయం శివాలయం వద్ద స్లో సైకిలింగ్, అనంతరం బైక్ స్లో, సాయంత్రం హైస్కూల్‌లో లాంగ్‌జంప్, రన్నింగ్ పోటీలు జరుగుతాయని తెలిపారు. పోటీలలో పాల్గొనే వారు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.



క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్సీ సునీత



బల్లికురవలో బ్యాడ్మింటన్ ఆడుతున్న సమన్వయకర్త హనిమిరెడ్డి

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా పోటీలు

- ప్రారంభమైన మండలస్థాయి పోటీలు
- ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు

చీరాల: గ్రామీణ స్థాయి నుంచి విద్యార్థులు ఆటల్లో మంచి నైపుణ్యం సాధించేందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. బుధవారం ఆమె చీరాల రూరల్ మండలం ఈపూరుపాలెం జెడ్పీ హైస్కూల్, పట్టణంలోని ఎన్ఆర్‌పీఎం హైస్కూల్‌లో జరిగిన మండల స్థాయి పోటీలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటల్లో మంచి నైపుణ్యం ప్రదర్శించాలన్నారు. ఇప్పటికే వార్డు సచివాలయాల స్థాయిలో ఆడి విజేతలైన వారిని మండల స్థాయిల్లో పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. మంచి ప్రతిభ కనబరచి జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలవాలన్నారు. చీరాలలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, బల్లికురవలో వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త పానెం హనుమరెడ్డి పాల్గొని క్రీడలను ప్రారంభించారు.



క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కరణం

మేదరమెట్ల: క్రీడాకారుల సామర్థ్యాన్ని గురించడం, శారీరక దారుఢ్యాన్ని పెంచుకునేందుకుగాను క్రీడలు ఉపయోగపడుతాయని అధికారులు పేర్కొన్నారు. బుధవారం కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, సెయింట్ ఆర్నాల్డ్స్ స్కూల్‌ల్లో క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయి. ఆటల పోటీలను తహశీల్దార్ సుశీల, ఎంపీడీవో సురేష్‌బాబు సర్పంచ్ బొనిగల ఎలీశమ్మ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వై.రత్నారెడ్డి, ఈవో శ్రీనివాసరావు, తదితరులు పర్యవేక్షించారు.



మేదరమెట్లలో ఆటను వీక్షిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కేటిల్ హెల్త్ కార్డులతో ఆరోగ్య భరోసా

అద్దంకి: కేటిల్ హెల్త్ కార్డులతో నాలుగు నెలల దాటిన దూడలు మొదలుకొని పెద్ద గేదెలు, అవులకు ఆరోగ్య భరోసా చేకూరుతుందని ఒంగోలు ప్రాంతీయ పశువ్యాధి నివారణ ప్రయోగశాల డిప్యూటీ డైరక్టర్ జీ పద్మావతి అన్నారు. 32వ జాతీయ గాలికుంటు నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తిమ్మాయపాలెం గ్రామంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాలికుంటు నిర్మూలన కోసం జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని 2వ తేదీ నుంచి మొదలు పెట్టినట్లు చెప్పారు. సంవత్సరానికి రెండు సార్లు వంతున ఇప్పటికి ఇది 32వ వ్యాధి నిరోధక టీకాల కర్యక్రమం అని చెప్పారు. కేటిల్ హెల్త్‌కార్డులను ప్రతి పశుపోషకుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏడీ మోహనరావు మాట్లాడుతూ అద్దంకి, కొరిశపాడు మండలాల్లో కార్డులను ప్రతి రోజూ గ్రామాల్లో పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఏహెచ్‌లు, పశువైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



కేటిల్ కార్డు అందజేస్తున్న డిప్యూటీ డైరక్టర్ పద్మావతి

దేవాంగులు ఐక్యంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆనందప్రసాద్

వేటపాలెం: దేవాంగులందరూ ఐక్యంగా ఉండాలని ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఆనందప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని దేశాయిపేట నాగలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో దేవాంగుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అనారోగ్యంత బాధపడుతున్న కుటుంబానికి దేవాంగ ప్రముఖులు రూ.61 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ సత్రం మల్లేశ్వరరావు, సజ్జా హేమలత, బండ్ల తిరుమలాదేవి, కుర్రా రాహుల్, యారాసు అరుణ్‌బాబు, బట్టా మోహన్‌రావు, గుత్తి విశ్వేశ్వరావు పాల్గొన్నారు.

హనిమిరెడ్డిని కలిసిన యాత్ర బృందం

అద్దంకి రూరల్: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహాన్ని విజయవాడలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఈనెల 19న ప్రారంభించనున్న సందర్భంగా ముఖ్యమంత్రికి థ్యాంక్స్ తెలియజేయాలని వైఎస్సార్ సీపీ నాయకుడు కావూరి జయకుమార్ చేపట్టిన యాత్ర బుధవారం ఒంగోలు నుంచి అద్దంకి చేరుకున్నారు. పలు గ్రామాల్లో పర్యటించారు. అనంతరం అద్దంకిలోని పార్టీ కార్యాలయంలో అద్దంకి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పానెం హనిమిరెడ్డిని కలిసి యాత్ర విశేషాలను వివరించారు. హనిమిరెడ్డి సంతోషం వ్యక్తం చేసి యాత్ర బృందాన్ని అభినందిచారు.



యాత్ర బృందాన్ని అభినందిస్తున్న హనిమిరెడ్డి

మద్యం బాటిళ్లు స్వాధీనం

చినగంజాం: మండలంలోని సంతరావూరులో 10 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమం మాట్లాడుతూ గ్రామంలో ఒక మహిళ అక్రమ మద్యం విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో తమ సిబ్బందితో దాడి చేశామన్నారు. ఆమె వద్ద 10 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకొని మహిళపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.



వెంకటేష్‌ను పరామర్శించిన మిజోరం గవర్నర్

మార్టూరు: చీరాల వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్‌ను మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబు పరామర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని వెంకటేష్ నివాసంలో గవర్నర్ కలుసుకొని ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.

గ్రానైట్ శ్లాబుల లారీ సీజ్



పట్టుకున్న గ్రానైట్ లారీ

బల్లికురవ: ప్రభుత్వానికి చెల్లించాల్సిన మైనింగ్ రాయల్టీ, జీఎస్టీ చెల్లించకుండా అక్రమంగా మహారాష్ట్రకు తరలిపోతున్న గ్రానైట్ శ్లాబుల లారీని మంగళవారం రాత్రి బల్లికురవ ఎస్సై వీ. వేమన సిబ్బందితో దాడిచేసి అదుపులోకి తీసుకున్నారు. వేమవరం జంక్షన్ నుంచి ఎంహెచ్ 12 పీక్యూ 8837 నంబర్‌గల లారీ పర్మిట్ లేకుండా ఓవర్‌లోడ్‌తో వెళుతుండగా ఎస్సై తనిఖీలో భాగం లారీని ఆపి తనిఖీ చేశారు. తనిఖీలో ఎలాంటి పత్రాలు లేకపోవటం రాయల్టీ, జీఎస్టీ చెల్లించనందున అదుపులోకి తీసుకుని బల్లికురవ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. లారీని సీజ్ చేసి మైనింగ్ అధికారులకు సమాచారం ఇచ్చారు.

రాములమ్మకు నివాళి అర్పించిన ఎస్సీ కమిషన్ చైర్మన్

ఒంగోలు సెంట్రల్: ముంగమూరు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన జై భీమ్ వాయిస్ నాయకులు కంకణాల ఆంజనేయులు తల్లి రాములమ్మకు ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ నివాళులర్పించారు. రాములమ్మ కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. దళితులకు ఎస్సీ కమిషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కంకణాల ఆంజనేయులు, బల్లికురవ వెంకట్, నాగరాజు, కొండసింగు రాజు, మిదసల ఆదినారాయణ, బడ్డకోటి, చైతన్య, ప్రసాద్, క్రిష్టారావు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్

సూచనలు పాటిస్తే అన్నదాతలకు మేలు

చీరాల టౌన్: వ్యవసాయశాఖ సిబ్బంది అందించే సూచనలు పాటిస్తే రైతులకు సాగుఖర్చులు తగ్గుతాయని మండల వ్యవసాయాధికారిణి ఐ.సుమతి అన్నారు. బుధవారం మండలంలోని బుర్లవారిపాలెం గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో రైతులతో ముఖాముఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని రైతులు సాగు చేస్తున్న వరిపంట భూములను పరిశీలించి రైతులకు పలు సూచనలు అందించారు. ఈసందర్భంగా ఏవో సుమతి మాట్లాడుతూ గ్రామాల్లోని రైతులకు నూతన వ్యవసాయ పరిజ్ఞానంపై అవగాహన కల్పించడంతో పాటుగా పంటల సాగులో యాజమాన్య పద్ధతులను అవలంబించే విధానాలపై సూచనలు అందించారు. రైతులు పంటల సాగులో తీసుకోవాల్సిన చర్యలు, రైతుల సంక్షేమంలో కోసం ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందని వీటి ద్వారా రైతులకు సబ్సిడీలు, పంటల సాగుకు అనువైన భూములు తదితర వివరాలను తెలుసుకోవచ్చన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ఆర్‌బీకేలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మిరపలో సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

నాగులుప్పలపాడు: మిరప పంట సాగు చేసిన రైతులు తమ పంటల్లో సస్యరక్షణ పద్ధతులు పాటించాలని ఉద్యానవనశాఖాధికారి ప్రత్యూష తెలిపారు. బుధవారం పోతవరంలో రైతులు సాగు చేసిన మిరప పంటను పరిశీలించిన అనంతరం రైతులకు పలు సూచనలు చేశారు. పంటలో సూక్ష్మపోషకాల లోపం లేకుండా చూసుకోవాలని దీనికి గాను పంట నాటిన 50, 65, 80, 95 రోజులకు ఒకసారి 2.5 గ్రాముల నుంచి 5 గ్రాముల సూక్ష్మ పోషక మిశ్రమం లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. సిబ్బంది చందు కృష్ణ, శృతి, రైతులు ఉన్నారు.

శింగరకొండ దర్శిని



ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్టు

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిరమాసం, పూర్వాషాడ నక్షత్రం, అమావాస్య తిథి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర బుధవారం తెలిపారు. ఉదయం బిందె తీర్థం, మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

నేడు ప్రసన్నాంజనేయస్వామికి అరటిపండ్ల పూజ

అద్దంకి రూరల్: జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమై శింగరకొండ ప్రసన్నాంజనేయ దేవస్థానంలో అమావాస్య సందర్భంగా గురువారం ఉదయం 8 గంటలకు పదివేల అరటి పండ్లతో పూజా కార్యక్రమం నిర్వహించనున్నట్లు దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్ తల్లాప్రగడ సుభద్ర బుధవారం ప్రకటనలో తెలిపారు. పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి కృపను పొందాలని కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్యం

చినగంజాం: జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఇంకొల్లు మండలం కోనంకిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుమారి, ఎంపీడీఓ ఆర్ఎం రాజ్యలక్ష్మి, ఈఓఆర్డీ శ్రీనివాసరావు, దుద్దుకూరు సెక్టార్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



కోనంకిలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అతిథులు

ఇమ్యూనైజేషన్‌ను సక్రమంగా చేయాలి..

చీరాల టౌన్: ఆరోగ్య ఉపకేంద్రాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణులు, బాలింతలు, ఐదేళ్లలోపు చిన్నారులకు అందించే టీకాలను సక్రమంగా అందించాలని పీహెచ్‌సీ సీహెచ్‌వో మోక్షవాణి సిబ్బందికి సూచించారు. బుధవారం మండలంలోని విజయనగర్‌కాలనీ, తోటవారిపాలెం ఆరోగ్య ఉపకేంద్రాల్లో జరుగుతున్న టీకాల విధానాన్ని సీహెచ్‌వో పరిశీలించి పలు సూచనలు అందించారు. ఆరోగ్య ఉపకేంద్రాల ద్వారా అందించే టీకాలను క్రమం తప్పకుండా అందించాలన్నారు. అనంతరం ఉపకేంద్రాల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

సందడిగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



రాఘవేంద్ర స్కూల్‌లో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు



అందమైన రంగవల్లులను తీర్చిదిద్దుతున్న కళాశాల విద్యార్థినులు

చీరాల అర్బన్/చీరాల టౌన్: ముందస్తు సంక్రాంతి సంబరాలు పట్టణంలోని రాఘవేంద్ర ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో నిర్వహించారు. స్కూల్ నందు భోగి మంటలు, పొంగళ్లు విద్యార్థులచే కోడిపందెంలు, గాలిపటాలు ఎగురవేశారు. పిల్లలకు సంక్రాంతి పండుగ విశిష్టత గురించి తెలియచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మణికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలానే పట్టణంలోని గౌతమి కాలేజీలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. విద్యార్థులు కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రాంగణంలో అందమైన రంగవల్లులను అద్భుతంగా తీర్చిదిద్దారు. భోగిమంటలు, హరిదాసుల వేషధారణలతో అలరించారు. విద్యార్థులను మేనేజింగ్ డైరెక్టర్ ఎం వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డైరక్టర్లు కె వెంకట్రావు, ప్రిన్సిపాల్ ఎస్.శ్యామ్‌ప్రసాద్, ప్రిన్సిపాల్, డైరెక్టర్ సీహెచ్.వరప్రసాద్‌లు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

వేటపాలెం: దేశాయిపేట ఆర్‌సీఎం చెర్చి వద్ద పేద 116 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్పు సేవా సంస్థ ప్రతినిధి మార్పు గ్రెగోరీ మాట్లాడుతూ తుఫాన్ బాధితులకు చేయూతగా నిచేందుకు సంస్థ ముందుకు వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో రెవరెండ్ పాదర్ కరుణాకర్, సిస్టర్ స్లీవ్, మార్పు విన్సెంట్ పాల్, అడ్వకేట్ సుధాకర్, జ్యోతుల ప్రకాష్, చేగుడి జాన్సన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మార్పు బాలదాసు, మార్పు జార్జి, మార్పు సుధా పాల్గొన్నారు.



నిత్యావసర వస్తువులు అందిస్తున్న ఫాదర్ కరుణాకర్

ముగిసిన న్యాక్ బృందం పర్యటన

చీరాల అర్బన్: పట్టణంలోని వైపే ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో రెండు రోజుల జరిగిన న్యాక్ బృందం పర్యటన బుధవారంతో ముగిసిందని ప్రిన్సిపాల్ సీహెచ్ రమణమ్మ తెలిపారు. న్యాక్ బృందంలో మహర్షి దయానంద విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ సంతోష్ నందాత్, ఉత్తరాఖాండ్‌లోని గర్వాల్ విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ శివ కుమార్ గుప్తా, రాంచి విశ్వవిద్యాలయం నుంచి బ్రజ్ క్రిశోర్ సింహ ఉన్నారు. ఈ బృందం రెండు రోజులు పాటు కళాశాలలోని వివిధ విభాగాలు, బోధనా పద్ధతులు, పరిశోధన అంశాలు, సేవా కార్యక్రమాలు, ప్రయోగశాలలు, వివిధ నాణ్యత అంశాలు గురించి చర్చించారు.



ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న న్యాక్ సభ్యులు

ఇష్టపడి చదవితే మంచి భవిష్యత్

బల్లికురవ: విద్యార్థులు ఇష్టపడి చదువుతూ మంచి ఫలితాలతో కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తేవాలని ఎంపీవో-2 కె రమేష్‌బాబు కోరారు. బుధవారం బల్లికురవ ప్రభుత్వ జూనియర్ కళాశాల 23వ వార్షికోత్సవం, ఫేర్‌వెల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియేట్ మొదటి రెండో సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పారితోషికాన్ని అందజేశారు. జూనియర్ ఇంటర్‌లో 452 మార్కులు సాధించిన కె. సాగరికకు రూ. 3348 లను అందజేశారు. వార్షికోత్సవంలో భాగంగా బాలురు బాలికలకు వేర్వేరుగా ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యాక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ ఎం అనిల్ కుమార్ అధ్యాపకులు ఎస్ఎస్ఏ జేఈ షేక్ రాజన్‌బాబు, ఎంఈవీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ పాల్గొని మాట్లాడారు.



విద్యార్థికి పారితోషికం అందజేస్తున్న ప్రిన్సిపాల్

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషిచేయాలి

చీరాల రూరల్: బాల కార్మిలను చాకిరి చేయిస్తే చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రామకృష్ణ హెచ్చరించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమాన్ని మంగళవారం వాడరేవు ప్రాంతంలో షాడోస్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని పలు దుకాణాలను, చేపల పరిశ్రమలను తనిఖీలుచేసి సంబంధిత యజమానులకు బాల కార్మిక వ్యవస్థపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షాడోస్ సంస్థ నిర్వహకులు రాజా సాల్మన్ మాట్లాడారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.